# ఆస్తిపన్ను వసూలుపై ఫోకస్

- మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు
- కూకట్‌పల్లి జంట సర్కిళ్ల లక్ష్యం రూ.220.18 కోట్లు
- ఇప్పటివరకు వసూలైంది.. రూ.129.96 కోట్లు
- వసూలు చేయాల్సింది.. రూ.90.22 కోట్లు



కూకట్‌పల్లిలోని జీహెచ్ఎంసీ జంట సర్కిళ్ల కార్యాలయం

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 7 : ఆస్తిపన్ను వంద శాతం వసూలే లక్ష్యంగా జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. అసెంబ్లీ ఎన్నికలతో రెండు నెల లుగా ఆస్తిపన్ను వసూలుపై దృష్టి పెట్టని అధికారులు ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న క్రమంలో నిర్దేశించిన ఆస్తి పన్నులను వసూలు చేసేందుకు చర్యలు చేపట్టారు. సర్కిళ్ల వారీగా మొండి బకాయిదారులను గుర్తించి రెడ్ నోటీసులు జారీ చేస్తున్నారు. నోటీసులకు స్పందించ కుంటే చట్టరీత్యా చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతు న్నారు. గతేడాది ఆస్తి పన్ను చెల్లించి ఈ ఏడాది చెల్లించని వారిని.. గత కొన్నేళ్లుగా చెల్లించకుండా మొండికేస్తున్న వారిని గుర్తిస్తున్నారు. కోర్టు వివాదాలు, ఇతరాత్రా కార ణాలతో ఆస్తిపన్ను చెల్లించని వారిని మినహాయిస్తూ మిగి లిన వారంతా తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని ఆదేశాలు జారీ చేస్తున్నారు.

**జంట సర్కిళ్ల పరిధిలో ఆస్తిపన్ను లక్ష్యం రూ. 220.18 కోట్లు..**

కూకట్‌పల్లి, మూసాపేట జంట సర్కిళ్ల పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరం ఆస్తిపన్ను వసూలు లక్ష్యం రూ. 220.18 కోట్లుగా ఉన్నతాధికారులు నిర్దేశించారు. జంట సర్కి ళ్లలో ఇప్పటి వరకు రూ.129.96 కోట్లు వసూలు కాగా ఇంకా రూ. 90.22 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉన్నది. మూసాపేట సర్కిల్‌లో రూ.119.27 కోట్ల లక్ష్యా నికి గాను రూ.74.15 వసూలు చేయగా రూ.45.12 కోట్లు వసూలు చేయాల్సి ఉన్నది. కూకట్‌పల్లి సర్కిల్‌లో రూ.100.91 కోట్లకు గాను రూ.55.81 కోట్లు వసూల య్యాయి. ఆర్థిక సంవ త్సరం చివరి నాటికి రూ.45.10 కోట్లు వసూలు చేయా ల్సి ఉన్నది. ఇందుకుగాను నెలవారి, రోజువారీ లక్ష్యాలను చేరుకోవాలని బిల్ కలెక్టర్లు, టాక్స్ ఇన్‌స్పెక్టర్లకు ఆదేశా లను జారీ చేశారు. ఇందులో భాగంగా డిసెంబర్‌లో రూ.22.56 కోట్లు వసూలు చేయాలని లక్ష్యాన్ని నిర్దేశిం చారు. మూసాపేట సర్కిల్‌లో రూ.11.28 కోట్లు.. కూక ట్‌పల్లి సర్కిల్‌లో రూ.11.28 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**ప్రతి ఆదివారం కాలనీల్లో అవగాహన..**

జీహెచ్ఎంసీకి చెల్లించాల్సిన ఆస్తిపన్ను బకాయిదారు లకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఆదివారం కాల నీలు, రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలతో సమావే శాలు నిర్వహించనున్నారు. సర్కిళ్ల పరిధిలోని మొండి బకాయిదారులను, పెద్ద మొత్తంలో బకాయిలున్నవారిని గుర్తించి రెడ్ నోటీసులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభిం చారు. ఆయా సర్కిళ్ల పరిధిలోని వాణిజ్య కేంద్రాలు, పరి శ్రమలకు చెందిన ఆస్తిపన్ను వసూలుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆస్తిపన్ను చెల్లించని గృహ యజమానులను నేరుగా కలిసి పన్ను చెల్లించాలని కోరనున్నారు. ఎస్ఎం ఎస్‌లు, ఫోన్లద్వారా బకాయిదారులకు సమాచారం అందిస్తున్నారు. రెవెన్యూ యంత్రాంగమంతా ఆస్తిపన్ను వసూలుపైనే ప్రత్యేక దృష్టి సారించారు.

**ప్రజలంతా సకాలంలో పన్నులు చెల్లించాలి..**



మూసాపేట సర్కిల్‌లో వంద శాతం ఆస్తిపన్ను వసూలు చేసేందుకు కస రత్తు ప్రారంభించాము. పన్నులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న వారి జాబితాను రూపొందిం చాం. ఎక్కువ మొత్తంలో పన్నులు చెల్లించాల్సిన వారికి రెడ్ నోటీసులు జారీ చేస్తున్నాం. పన్నులు చెల్లించడంలో మొండికేస్తే జీహెచ్ ఎంసీ రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటాము. మరోవైపు కాలనీల్లో పన్నులు చెల్లించాలని కోరుతూ అవ గాహన కల్పిస్తున్నాం. సకాలంలో పన్నులు చెల్లించి నగ రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతున్నాం.

**- ఏ. రమేశ్, ఉప కమిషనర్, మూసాపేట సర్కిల్**

## యువకుడి బలవన్మరణం

**మేడ్చల్, డిసెంబరు 7:** యువకుడు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...మేడ్చల్ పట్టణంలోని బ్యాంక్ కాలనీలో సాధన స్కూల్ సమీ పంలో మట్టపర్తి రామకృష్ణ రావు తన కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. బుధవారం ఆయన కిస్మస్ ప్రార్థనల కోసం కొంపల్లికి వెళ్లాడు. అదే సమ యంలో ఆయన భార్య, కూతురు కేఎల్ఆర్ వెంచర్‌లో జరుగుతున్న ప్రార్థన లకు వెళ్లారు. తన కొడుకు విష్ణుప్రసాద్(24) మాత్రం ఒక్కడే ఇంట్లోనే ఉన్నాడు. రామకృష్ణారావు కూతురు సత్యప్రతిష్ఠ ప్రార్థనల అనంతరం ఇంటికి తిరిగి వచ్చారు. తలుపులను ఎంత తట్టినా విష్ణు ప్రసాద్ తీయలేదు. దీంతో కిటికీని తెరిచి చూడగా విష్ణు ప్రసాద్ ఫ్యాన్‌కు ఉరేసుకొని, వేలాడుతూ కన్పిం చాడు. ఇరుగు పొరుగు సాయంతో తలుపులను తెరిచి, విష్ణు ప్రసాద్‌ను వెంటనే స్థానికంగా ఉన్న హాస్పిటల్‌కు తరలించారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే చనిపోయినట్టు ధ్రువీకరించారు. వ్యక్తిగత కారణాల బలవన్మరణా నికి పాల్పడినట్టు కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొ న్నారు. కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మేడ్చల్:** గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్‌లో జరి గింది. మేడ్చల్ దవాఖానలో చికిత్స పొందుతున్న వ్యక్తి(30) గురువారం మృతి చెందాడు. అతడి కోసం ఎవరూ రాకపోవడంతో పోలీసులు సమా చారం ఇచ్చింది. దీంతో పోలీసులు ఆ మృతదేహానికి గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## భార్యాభర్తల మధ్య గొడవ..భర్త ఆత్మహత్య

**జవహర్‌నగర్, డిసెంబర్ 7:** భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరి ధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... దమ్మాయిగూడలోని రాజీవ్‌రెడ్డినగర్‌కాలనీలో పోచంపల్లి పవన్‌కల్యాణ్, భార్య నిరీషాతో కలిసి నివాసముంటున్నాడు.

భార్యాభర్తలు ఇద్దరు ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవారు. సంవత్సరం క్రితం ప్రేమ వివాహం చేసుకున్న పవన్ కల్యాణ్(27) దంప తులు అన్యోన్యంగా ఉండేవారు. కొంత కాలంగా భార్యాభర్తల మధ్య చిన్న చిన్న విషయాలకే తరచూ గొడవలు చోటుచేసుకునేవి. ఈనెల 6న పనికి వెళ్లి ఇంటికి వచ్చిన భార్యాభర్తలు గదిలో పడుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటమాట పెరిగి గొడవలు చోటుచేసుకోగా పవన్‌కల్యాణ్ చున్నీతో బయటకు వచ్చి మరో గదిలోకి వెళ్లి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో ‘ఎస్‌కేఎం’ విద్యార్థుల ప్రతిభ

**మేడ్చల్ రూరల్, డిసెంబర్ 7:** జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ లోని ఎస్‌కేఎం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. అండర్ 14 విభాగంలో అరుణ్, శ్రీవాణి, అండర్ 17లో అక్షయ, మహాలక్ష్మి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి, రాష్ట్ర స్థాయిలో జరిగే 67వ ఎస్‌జీఎఫ్ఐ పోటీ లకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను జోనల్ సెక్రెటరీ నాగరాజు, పాఠశాల యాజమాన్య సభ్యులు అభినందించారు.


ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

## పేదలను ఆదుకోవడమే లక్ష్యం

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 7:** ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న పేద ప్రజలను ఆదుకోవటమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తు న్నట్లు అవుషాపూర్ సర్పంచ్ కావేరి తెలిపారు. మండల పరిధి అవుషాపూర్‌లో ఆర్థికంగా పేద వాడైన ఓ దళిత యువకుడి వివాహానికి గాను సర్పంచ్ కావేరి పుస్తెమట్టెలు, నూతన వస్త్రా లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు మచ్చేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను సహించం

**జవహర్‌నగర్,డిసెంబర్ 7:** ప్రభుత్వ భూ ముల్లో అక్రమ నిర్మాణాలను సహించబోమని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సంతో షనగర్‌కాలనీలో అక్రమంగా నిర్మించిన కట్టడా లను గురువారం తహసీల్దార్ ఆదేశాల మేరకు కూల్చివేశారు. కార్యక్రమంలోరెవెన్యూసిబ్బంది ఉన్నారు.


అక్రమ కట్టడాల కూల్చివేస్తున్న దృశ్యం

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు


ఓ ఇంట్లో దోమల మందును స్ప్రే చేయిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, కమిషనర్

**పీర్జాదిగూడ,డిసెంబర్7:** పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో దోమల నివార ణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా గురువారం కార్పొరేషన్ పరిధిలో ఇంటిం టికి శానిటేషన్ సిబ్బందితో కలిసి వెళ్లి ఎలక్ట్రిక్ హ్యాండ్ స్ప్రే మిషన్‌తో దోమల మందు పిచికారీ చేయించి పౌరులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇస్లావత్ నమ్మ, వార్డు కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు


కార్మికులతో సమావేశం నిర్వహించిన చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్

**ఘట్‌కేసర్,నవంబర్7:** మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పరి శుభ్రత పనుల ను మరింత వేగవంతం చేయాలని చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ పారిశు ధ్య కార్మికులకు సూచించారు. గురువారం డ్వాక్రా భవనంలో పారిశుధ్య కార్మికులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కారణంగా వార్డుల్లో ఇన్ని రోజులు పారిశుధ్య పనులు మందకొడిగా సాగాయన్నారు. ఎన్నికల పనులు పూర్తికావడంతో సిబ్బంది తమ తమ వార్డుల్లో పారిశుధ్య పను లను ఎథావిధిగా కొనసాగించాలని అన్నారు. పారిశుధ్య పనులు సక్ర మంగా జరిగేలా వర్క్ ఇన్‌స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య విషయంలో కార్మికులు గాని,అధికారులు గాని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆమె అన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన


వైద్య శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ ఆంజనేయులు

**శామీర్‌పేట,డిసెంబర్7:** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసు కుని ఆరోగ్యా న్ని కాపాడుకోవాలని సర్పంచ్ సింగం ఆంజనేయులు అన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో గురు వారం మెడిసిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు.ఈ శిబిరంలో 110 మందికి షుగర్, బీపీ, కంటి, చెవి, ముక్కు, గొంతు, పరిటీజలు, టీజకట్టు, గడ్డలు, కణతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచి, ఊపిరితిత్తుల సాధారణ పరీక్షలు చేశారు. అనంతరం వారికి మందులు పంపిణీ చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇమ్రాన్, శిరీషా, రవిబాబు, కృష్ణ, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమార స్వామి, నాగార్జున, బాలకృష్ణ, మీరా,వార్డుసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## కోతుల సమస్యను పరిష్కరించాలి

**శామీర్‌పేట, డిసెంబర్ 7:** కోతుల సమస్యను పరిష్కరించాలని శామీర్ పేట గ్రామస్తు లు కోరారు. ఈ మేరకు శామీర్‌పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనికకు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. శామీర్‌పేట గ్రామంలో కోతులు చిన్నారులు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయని,ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, పవ న్‌గౌడ్, శ్రీకాంత్, పోచయ్య, బాల్‌రాజ్‌గౌడ్, ఆంజనేయులు, కృష్ణ, ఇలి యాస్, తదితరులు పాల్గొన్నారు.


జీపీ కార్యదర్శి మౌనికకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు